# కుసుమ జయభేరి

తెలుగు సాహిత్య సేవా సాంస్కృతిక e-మాసపత్రిక




**KUSUMA JAYABHERI E-MAGAZINE**

**Monthly Telugu Language.**

సంపుటి-11 సంచిక-1 అక్టోబర్-2025 ఎడిటర్ - డాక్టర్ రాధా కుసుమ






Ph: +91 99892 41319 | Email: kusumajayabheri@gmail.com

www.kusumajayabheri.org

# వ్యాసాలు

## అక్షయ అక్షర కావ్యం

ఎవ్వరి మోములో అనునిత్యం
చిరుదరహాసం తొణికిసలాడునో
ఎవ్వరి ప్రసంగంలో సెలయేటి గలగల
సవ్వడులు ప్రతిధ్వనించునో
ఎవ్వరి పాటను వింటే కోయిల కంఠస్వరం
వినిపించి మధురానుభూతిని కలిగించునో
ఎవ్వరి కవిత్వంలో అమృత ధారలు కురియచేయునో
ఎవ్వరి పలుకరింపులో ఆత్మీయతాను
రాగాలు ప్రసరించునో ఎవ్వరి పేరులో కాంతి రేఖలు
ప్రకాశించునో

వారే మన త్రిభాషా కోవిదురాలు, బహుముఖ ప్రజ్ఞాశాలి, అనువాదకురాలు, గాయకురాలు, కవితా గోష్ఠుల నిర్వాహకురాలు (జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో) కథా, కవితా, పద్య, ప్రభలు, సుభాషితాలు విభిన్న సాహితీ ప్రక్రియల నిష్ణాతురాలు లెక్క లెన్నన్ని అవార్డులును, రివార్డులను ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల నుంచి పొందినా.. నిగర్వి, నిరాడంబరత, నిస్వార్థం, దేశభక్తి, భారతీయ సంస్కృతికి ఆనవాలుగా నిలిచే వారి రూపం, వ్యక్తిత్వం. సామాజిక స్పృహను కలిగి, సామాజంలోని నిస్పృహలు,జాడ్యాలను నిశితంగా పరిశీలించి సమాజాన్ని చైతన్య దిశలో నడిపే దిశలో తన కలంతో సాహితీ సేద్యం చేస్తున్నారు.

గత నాలుగు దశాబ్దాలు పైగా సాహితీ సేద్యం చేస్తూ సామాజిక చైతన్య కర్తగా, అభ్యుదయ రచయితగా కన్నడ, తెలుగు రాష్ట్రాలలో అత్యుత్తమ సేవలతో నిరుపమాన కీర్తిని గడించిన ప్రతిభాశాలి శ్రీమతి దేవర కొండ ప్రభాశాస్త్రి.

వివాహం అనంతరం ప్రభా శాస్త్రి జోశ్యులుగా వినతికెక్కారు. "భూమిక" 68 కవితలతో నిండిన కవితా సంపుటి. వారి అనుభవాలు,చూసిన సంఘ టనలు ఆధారంగా చేసుకుని నవరసాలను, తాత్త్వికతను, దేశభక్తిని, సామాజిక పరిస్థితులను,స్త్రీ సమానత్వం, స్వేచ్ఛ ప్రకృతి, పంచ భూతాల తత్త్వం,దేశ సంస్కృతిని ప్రతిబింబించే విభిన్న తరహా అంశాల సమాహారమే ఈ భూమిక కవితా సంపుటి.వీటిలో చాల కవితలను ఇంతకు పూర్వం పలు వాట్సాప్ గ్రూపుల్లో,జూమ్ మీటింగ్ లలో వినిపించగా సాహితీ ప్రియులను అలరింపచేసిన కవితలివి.భూమిక కవితా సంపుటి పుస్తకాన్ని 2024 సంవత్సరంలో అక్టోబర్ లో తణుకు వాస్తవ్యులు శ్రీమతి అనురాధ గారి ఆధ్వర్యంలో చక్కని ముఖ చిత్రంతో మైసూర్ వాస్తవ్యులు ముద్రణ కర్తలు శ్రీ రామనాథం గుప్తగారు 93 పేజీలతో నిండిన పుస్తకాన్ని అందంగా ముద్రించారు.

విలక్షణ, విభిన్న తరహా సృజనాత్మక రచనతో, అందమైన పొందికైన శీర్షికలతో, సరళ మృధుమధురమైన భాషాశైలిలోమనసు పెట్టి వ్రాసిన కవితలు. ఈ పుస్తక సంపుటికి గౌరవనీయులు విశ్రాంతి విద్యాధికారి గిరిజన సంక్షేమ పాఠశాల పశ్చిమ గోదావరి జిల్లా,జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ కళా వేదిక డాక్టర్ పార్థసారథి గారు చక్కని కూర్పుతో ముందు మాటలో కొన్ని కవితలను విశ్లేషించారు. 1-12 పేజీల వరకు పబ్లిషర్ శుభాకాంక్షలు వాక్యాలు, విడుదల చేసిన సంవత్సరం కాపీల సంఖ్య, వెల తదితరాలు, పుస్తకం పేరు అంకితం ఇచ్చిన రచయిత తండ్రి చిత్రపటం, ముందు మాటలు, రచయిత్రి కృతజ్ఞత వాక్యాలు చేరి ఉండగా 13 వ పేజీల నుండి 91వ పేజీల వరకు వరుసగా ఈ క్రింది శీర్షికల క్రమంలో ఉండగా చివరి రెండు పేజీలో కవయిత్రి ప్రభా శాస్త్రి గారి పరిచయం చేర్చబడి ఉంది.

## ఇందులోని కవితలు వరుస క్రమంలో చూస్తే ఇలా ఉన్నాయి

1. శ్రీమంతాల సిరి
2. మనసు దోచావు
3. బాల గోపాల
4. ప్రేమ పరుగులు
5. తెలుగు మల్లి

6. తుంటరి
7. జాబిలి
8. ఉండిపో
9. అలాచూడకు
10. అందాల భావం
11. ఎవరు ఆమె
12. యాదృచ్ఛికం
13. వైజయంతిమాల
14. వెన్నెల అందం
15. వేగు చుక్క
16. వీధి బతుకులు
17. సరదాల ఉగాది
18. త్యాగ నిరతి
19. తెలుగు దీపం
20. తప్పు ఎవ్వరిది
21. స్వేచ్ఛనిద్దాం
22. స్వర్ణ పుష్పాలు
23. సుఖినోభవంతు
24. సొల్లు వద్దు..రా
25. సింగిరెడ్డి సింగమే
26. సింహవాహినీ జయము
27. సహజ ఆలోచన చెయ్యి
28. రుద్రవీణ
29. మావూరు
30. ప్రభంజనం
31. గోతులుతవ్వకు
32. ప్రభాత గీతం
33. పిచ్చి అమ్మ
34. పల్లె విద్య
35. ఒంటరి జీవి
36. ఓ గీత కార్మికుడా!
37. నువ్వు నా వాడివే
38. నువ్వు అంతే

39. నువ్వేక భావకవి
40. నీ సాహిత్య మౌనరాగాలు
41. నా కలం కన్నీరు
42. నా భారతం
43. అగ్నిశ్వాసలు
44. నా జన్మ చిరునామ
45. మౌన రాగం
46. మార్పు తెచ్చుకో
47. మన కాళోజీ
48. మల్లిమొగ్గలు 49.మహిళా ఇక్కట్లు
50. ఎవ్వరూ గాంధీ అవ్వలేదు
51. మా నాన్న బంగారం
52. కురుక్షేత్రం బృహన్నల నీవే!
53. కరుడు కట్టిన కరుణ
54. కార్మిక ప్రస్థానం
55. గుట్టు రట్టే
56. గూడు కావాలి
57. గబ్బిలం బ్రతుకులు
58. చాటుకో
59. అమ్మలేదు
60 గులాబి
61. ఏమా కవితా
62. నా మదిలో
63. ఒక్కసారి..
64. కార్గిల్ కార్గిల్
65. బంధం
66. బ్రతుకు బాట
67. తేనె పలుకులు
68. మహా ప్రళయం

ఇలా 68 కవితలు కూర్పుతో నిండినది ఈ పుస్తకం. తొలి కవిత శ్రీమంతాల సిరి కవితను పరిశీలిస్తే స్త్రీ తత్వాన్ని తరువుకు ఆపాదించి ఆమె హావ భావాలను తరువులో ప్రతిబింబించిన తీరు తరువుల ప్రాముఖ్యత వర్ణన అమోఘం కమనీయం./ అద్భుతం ఆశ్చర్యం/తరువు తల్లి కాబోతుంది

వింత / చూడచూడ ముచ్చటే సుమా! / ఓ ముద్దుల గుమ్మ / కొమ్మల చిగురులు తొడిగింది కోటి కోరికలు తీరే కోమలి / ఆరుపువ్వులు ఆరు కాయలుగా / ఊహల్లో గాలితో చేరి ఊయలూగుతుంది / కఠిన మూర్ఖులు గుండెలు లేని మనుషులు / స్వార్థ పరులు గొడ్డలి దెబ్బలు నిరాశ నింపు / రెమ్మలు కొట్టి వృక్షరాణిచే కన్నీరు పెట్టించు /......చెట్టు పుట్ట పీకి పాపం చేయకండి/ పిల్లాపాపలతో మమ్మల్ని ఆడి పాడనివ్వండి / నిస్వార్థ పరులై రక్షించి కాపాడండి/మనసులు మార్చుకొని మంచిగా మారండి/ మమ్మల్ని శ్రీమంతులు సిరులుగా సాగనీయండి / అద్భుత భావ కవిత్వానికి తా ర్కా ణ ం .
ఈ కవిత *తెలుగు మల్లి*భాషాభిమానంతో అభివ్యక్తం చేసిన ఈ కవితలో తెలుగు జిలుగులు కమనీయత అగుపడుతుంది.తెలుగు భాషా తల్లికి మల్లెల అభినందనాలు/లలితము లలితమైన తెలుగు నేర్వాలి/ గుండ్రంగా అక్షరాలను గుణింతాలు దిద్దాలి/భాషాభిరుచి తెలిసి తెలిపి మాట్లాడి మాట్లాడించాలి/....శుద్ధమైనది శుభములిచ్చేది మాతృభాషను పొగడాలి/మాతృభాషను మాట్లాడాలి / బ్రతుకు బాట కొన్ని జీవితాలు అంతే/ అలా కష్టపడడానికి/అలవాటై గడిచిపోతాయి/.... బ్రతకడం తప్పని సరైనప్పుడు/సర్దుకొని పోతే/ అది ముద్దులు ముచ్చట/ సుఖం సౌభాగ్యం తనివి తీర్చే ఆనందం/ఇందులో జీవిత సత్యాన్ని విడమరిచి చెప్పారు గబ్బిలం బ్రతుకులు ఈ కవితలో పేదవాడి బ్రతుకును గబ్బిలం ఆకారంతీరుతో పోలుస్తూ వారి బాధలను కన్నులకు కట్టారు రచయిత్రిగారు పేదరికం కరకర మండుతుంది/ నిప్పుతో కాలుస్తున్న ఆకలి / శ్రామికుడి బ్రతుకు గబ్బిలమే / తలక్రిందులుగా రేయి పగలు / శ్రమించినా నిండని పొట్ట ఏడ్పులు...తర్కబద్ధజ్ఞానంతో కలగాలి మార్పులు / ఆ... రోజు దాకా తప్పదు తలక్రిందుల జీవితం/అన్నా ఆగాలి,రావాలి కావాలి ఓర్పున నీకు / అక్షర జ్ఞానం పెరిగితే మారతాయంటారు కవయిత్రి మహాప్రళయం ఇందులో జల ప్రళయంతో సంభవించే పరిణామాలు మానవతా దృక్పథంతో చేపట్టవల్సిన కార్యక్రమాలను సరళ పదాలతో భీకర ప్రళయాన్ని ఉపమాలంకార రూపంలో రచయిత్రిగారు తమదైన శైలిలో అభివ్యక్తం చేసారు. వర్షం వచ్చింది దుఃఖం తెచ్చింది / కుంభాలతో కుందేలు లా గెంతింది/మహా ప్రళయ తాండవ నృత్యం దంచింది/ .....భావ ఉంటే త్వరగా రండి బంకమన్ను నీళ్లు తోడండి/

కూడు గుడ్డ గూడులు ఇవ్వండి / బ్యాంకులో దాచిన డబ్బు మూటలు పంచండి /...... ప్రళయం రాజేసిన మారణహోమాన్ని శాసించండి / ప్రత్యక్ష దేవుళ్ళై బ్రతికి బట్టకట్టండి / ప్రేమ పరుగులు ఈ కవితలో ప్రేమ తత్వాన్ని చక్కని భావుకతను కనబరిచారు. ప్రేమిస్తేనిల్లు / కుదిరితే తాళి కట్టు / లేకపోతే పరిగెత్తు / వీలైతే పారిపో.... నీ శక్తి చాటు /పారే జలపాతంలా / పిల్ల తెమ్మరలా / ఊగేఊహాల్లో / కసికసిగా రవిపై /... చెలిలో చిరు చిరు నవ్వులు / చిందించి కాలం గడుపు / ఈ కవితలో శ్రీ శ్రీ కవిత్వం స్మరణకు. అలాగే మనసుకు వయసుతో సంబంధం లేదని ఈ కవితా రచన ద్వారా కవయిత్రి హృదయం తెలుపుతుంది.ఇదే భావాన్ని*ఉండిపో* అనే కవితలో కనబడుతుంది ఎదలో ఎన్నో ఊసులు/ ఎప్పటికప్పుడు అవి కొత్తవి / ఏవేవ్వో నీతో చెప్పాలని / ఏదేదో రాయాలని ఆశ / ఏమిటో ఈ పిచ్చి / తటిల్లతను తక్కున చేరి / ఆలింగనాలను మురి పించు / ....మున్నీట ముంచిన తేన్నీట తేల్చిన / నీకే ఆ హక్కు పొత్తు/ ఇలా ప్రతి కవితలో శీర్షికకు అను గుణంగా చక్కని రసాత్మకంగా సరళ పద ప్రయోగాలతో భావయుక్తంగా, కొన్ని చోట్ల అలంకార భూషితంగా కవితలల్లిన తీరు కమనీయం. వర్ధమాన, వర్తమాన కవులకు మార్గదర్శకం.వీరి కవితా రచనా శైలి, శీర్షికల ఆధారంగా వారి సామాజిక స్పృహ, చైతన్యం అవగతం అవుతుంది. ఈ కవితా సంపుటి పుస్తకాన్ని చదివిన వారంతా తమ కవితా రచనలను మెరుగులు దిద్దుకోకుండా ఉండలేరని చెప్పవచ్చు.

మునుముందు మరిన్ని కవితా సంపుటులను సాహితీ ప్రియులు కోసం వెలువరించాలి శ్రీమతి ప్రభా శాస్త్రి జోశ్యులుగారు. భూమిక అనే పదానికి బహుళార్థాలున్నాయి. ముందుమాట, నేపథ్యం, నాటకంలోని పాత్ర నటుడి వేషధారణను, సంస్కృతంలో భూమి లేదా "నేల" బౌద్ధమతంలో స్పృహపలు అర్థాలను సూచించిన అన్ని అర్థాలను కలగలిపినదే ఈ భూమిక కవితలు సంపుటి పుస్తకం. మచ్చుకకు కొన్ని కవి తలను ప్రస్తావించి చూస్తే రచయిత్రి సృజన సామాజిక స్పృహను, సున్నిశిత స్వభావం పాఠకులకు క్షుణ్ణంగా అవగతం అవుతుంది.

## రచయిత్రి ప్రభా శాస్త్రి గురించి

**పేరు:** ప్రభాశాస్త్రి జోశ్యులు

పెళ్లికి ముందు దేవరకొండ ప్రభావతి వీరికి దేవరకొండ బాలగంగాధర తిలక్ గారు వరుసకు సోదర సమానులు వారు వయసు రీత్యా చాలా రచయిత్రి కన్న చాలా పెద్ద వారు.

**వృత్తి:** కవియిత్రి, రచయిత్రి, అనువాదకి, గాయకి

**విద్య:** M.A. (History), M.A. (Telugu)

**తల్లిదండ్రులు:** దేవరకొండ వెంకయ్య, దేవరకొండ భాస్కరమ్మ

**భర్త:** డా. జె.సి.వి. శాస్త్రిగారు,
మైసూరు యూనివర్సిటీ జియాలజీ ప్రొఫెసరుగా, హెడ్డు డీన్‌గా పనిచేశారు.

**ముద్రితాలు:** రససుధలు, నీ కోసం, మధుర భావాలు, ‘

‘కథా ప్రభ’’ కథల సంపుటి, స్వాతి ముత్తు, తెలుగు నుంచి కన్నడకు అనువాదం,

‘‘దేవమ్మ లోట’’ బాలల కథా సంపుటి,

‘‘ఫ్రాగి మరియు స్నేహితులు’’ బాలల కథల కావ్యము.

కన్నడములో, ‘‘కావ్య సుప్రభ’’, కవితల సంపుటి, రససుధలు, నీ కోసం, మధురభావాలు, ‘‘కథా ప్రభ’’ కథల సంపుటి, స్వాతిముత్తు, దేవమ్మ లోటా, ఫ్రాగి మరియు స్నేహితులు, కావ్య సుప్రభ, మాయా దర్పణం.

అలాగే, యుగోస్లోవియా దేశంలో నాల్గు కవితలు వారి పుస్తకంలో స్పానిస్, ఫ్రెంచ్ భాషల్లో ముద్రితమై గౌరవ ప్రశస్తి పొందేరు.

**బిరుదులు:** 2021-2022లో హాస్య కవి వతంస, కళాత్మ, కవిచంద్ర, కవితా శ్రీ, సాహిత్య విక్రమార్క, భాషా బాంధవ్యవి, సామ్రాట్ - సామ్రాజ్ఞి, విశిష్ట సేవా ప్రశస్తి.

**అవార్డులు:**

డా॥ బి.ఆర్.అంబేదర్కర్ రత్న జాతీయ లిటరి అవార్డ్, హైదరాబాద్‌లో మూడురోజులు జరిగిన ప్రపంచ మహా సభలలో కర్ణాటక నుంచి తెలుగు కవిగా సన్మానం.

ఉదయ కళానిది యాదాద్రి శిల్పకళా సభలో కర్ణాటక నుంచి కవిగా సత్కారం. ప.గో. జిల్లా తణుకులో శ్రీ యర్ర మిల్లివారి ఉగాది పురస్కారము.

"కవితా శ్రీ" పురస్కారము.

నిడదవోలులో నరేంద్ర సాహితీ వారు "గురురత్న" పురస్కారము.

తిరుపతిలో గుర్రం జాషువా సాహితీ పురస్కారము.

దేశభక్తి సాహిత్య పత్రికవారు "సాహిత్య విక్రమార్క" పురస్కారము.

ఉత్తర కెనడా తెలుగు తల్లి సంస్థ వారు చేసిన కరోనా కథల పోటీలో ప్రథమ బహుమతి.

అనంతపురంలో 33 గంటలు 44 నిముషాల 55 సెకన్‌లు జరిగిన తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్, తానా బుక్ ఆఫ్ రికార్డ్స్ పొందారు.

హైదరాబాద్ రవీంద్ర భారతిలో "తెలుగే ఒక వెలుగు" గ్రంథానికి కవితను ఇచ్చి పెద్దలచే "మన ఉనికి చాటుదాం"మని గౌరవించారు.

ఉత్తర అమెరికావారు (తానా) ఏర్పరచిన 21 దేశాల ప్రపంచ తెలుగు కవితా సమ్మేళనం చేశారు. రాగరమ్య సాంస్కృతి కళల సంస్థలో సంక్రాంతి, ఉగాది కవి గోష్టిలో వీడియోలు ప్రెజెంట్ చేసి 4 పురస్కారాలు పొందారు.

ఆత్మశ్రీ సాంస్కృతి ప్రతిష్ఠా(రి) బెంగళూరు వాళ్ళు 13-2-2022

"మథర్ తెరిస్సా" సద్భావన ప్రశస్తిని అందచేశారు

3-6-2022 కర్ణాటకలోని మండ్య ప్రాంతములో "తలకాడు గంగ సేవా ప్రశస్తి" ఇచ్చి గౌరవించారు.

మోరీషెష్ దేశంలో ఉన్న తెలుగువారికోసం పురాణం కథలు, పండుగలు, ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా అభివృద్ధికోసం ప్రసంగాలు, పాటలు మోరీషెష్ కార్పొరేషన్ ఆకాశవాణి రేడియోలో ఎన్నో కార్యకమాలు చేశారు.

శ్రీ నందమూరి తారకరామారావు శతజయంతి మహోత్సంలో "శ్రీ యన్.టి. రామారావు ప్రతిభాపురస్కారం".

నవభారత నిర్మాణ సంఘంవారు "సాహితీ రత్న-2023" పురస్కారం 3-2-2023 ఇచ్చారు.

ఈమధ్య 25-6-2023 మైసూరులో జరిగిన తెలుగు-కన్నడ కవి గోష్టిలో, "సాహితీ రత్న" బిరుదు శ్రీ శ్రీ కళా వేదికవారు అందచేశారు.

బాల సాహిత్యంలో ముప్పై కథలు వ్రాసి పిల్లల కోసం గూగుల్ ల్లో చెప్పేరు

మారీషెష్ దేశంలో ఉన్న తెలుగు వారికోసం పురాణ కథలు, పండగలు, సంప్రదాయాల గురించి మారీషెష్ కార్పొరేషన్ రేడియోలో ప్రసంగించారు.

ఇప్పుడూ పాటలు, కథలు, కవితలు మూడు భాషల్లో రాస్తున్నారు.

10-12-2023 మైసూరులో అభిరుచి బళగ(రి) ఆమెకు "అభిరుచి సాహిత్య రత్న" ప్రశస్తి ఇచ్చి ఘనంగా సత్కరించారు.

అలాగే ఫటైల్ బ్రెయిన్ ఆఫ్ ఇంటర్నేషనల్ సాహిత్య సభలలో ఆమె ఎన్నోసార్లు జూమ్ మీటింగ్స్‌లో తమ ద్విభాష కవితా గానాలు చేసి అందరి ప్రశంసలు పొందేరు.

భద్రాచలంలో తాతోలు దుర్గాచారి ప్రమీల సంస్థవారు "అక్షర ప్రభ" బిరుదు ఇచ్చిగౌరవించారు. 27-5-2024 ప్రభాశాస్త్రి గారిని అర్జెంటైనా దేశంలో సాంస్కృతిక రాయబారిగా పదవి ఇచ్చారు.

8-11-2024 నుంచి 17 -11-2024 దాకా జరిగిన Vertual Book Fair ఇంటర్నేషనల్ కార్యక్రమాలకు 21 విదేశాల నుంచి ‘‘భారతీయ సాంస్కృతిక రాయబారిగా’’ ఎన్నుకోబడి అత్యుత్తమంగా ప్రదర్శనలు, కవి సాహిత్య గోష్టులలో సుమారు భాషలవారిని ఒక వేదిక మీదకు తెచ్చి దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతలు పొందిన మొట్ట మొదటి ద్విభాషి ఇంతటి పేరుప్రఖ్యాతులు గడించడం మన తెలుగు వారందరికి గర్వకారణం.

కేంద్ర సాహిత్య అవార్డును అందుకోవాలని అభిలిస్తున్నవారిలో నేను ఒకదానిని.
వేమూరి కమలాకర్ సుజాత రాజేంద్ర నగర్ మండలం రంగారెడ్డి జిల్లా

# “ప్రజాస్వామ్య తపస్వి – తెలంగాణ మట్టి గర్వకారణం బూర్గుల రామకృష్ణ రావు”

బూర్గుల రామకృష్ణ రావు పేరు వినగానే తెలంగాణ మట్టిలో పెరిగిన ఒక నిజమైన ప్రజానాయకుడి రూపం మన కళ్ల ముందు ప్రత్యక్షమవుతుంది. ఆయన జీవితం కేవలం ఒక నాయకుడి కథ కాదు, ఒక యుగానికి ప్రతీక. స్వతంత్రం కోసం పోరాడిన రోజుల నుండి రాష్ట్రం తొలి ఎన్నికైన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలం వరకు ఆయన పయనం మన సమాజానికి ఒక మార్గదర్శక దీపం.

మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి ప్రాంతంలోని పడకల్లు అనే చిన్న గ్రామంలో ఆయన జననం జరిగింది. చిన్నతనంలోనే చదువుపై ఆసక్తి పెంచుకొని, పట్టుదలతో ఉన్నత విద్యను సాధించారు. పూణేలో చదివి న్యాయశాస్త్రంలో పట్టా తెచ్చుకొని, తరువాతి దశలో ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారు. చదువులో గట్టి పునాది వేశాడు కానీ అంతకంటే గట్టి పునాది ఆయన మనసులో పెరిగిన ప్రజాసేవా సంకల్పమే. అప్పటి నిజాం పాలనలో ప్రజల జీవితం కష్టాలతో నిండిపోయి ఉండేది. సాధారణ ప్రజలకు మాట చెప్పే హక్కు లేని సమాజంలో ఆయన ధైర్యంగా ముందుకొచ్చారు. కాంగ్రెస్ కార్యకలాపాలలో భాగస్వామ్యం అవుతూ, హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెస్‌ను బలపరిచారు. ‘చోదో భారత్’ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లడం ఆయన ధైర్యసాహసానికి నిదర్శనం. దేశ స్వాతంత్ర్యం కోసం, ప్రజల స్వేచ్ఛ కోసం కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఆరంభమైనప్పుడు బూర్గుల గారి పాత్ర మరింత స్పష్టమైంది. 1948లో వేలోడి మంత్రివర్గంలో ఆయన రెవెన్యూ, విద్యా శాఖలను చేపట్టారు. తరువాత 1952లో జరిగిన ఎన్నికల్లో గెలిచి రాష్ట్రపు తొలి ఎన్నికైన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ముఖ్యమంత్రి అవ్వడం కేవలం ఒక వ్యక్తిగత గౌరవం కాదు, తెలంగాణ రైతు, కార్మిక, వెనుకబడిన వర్గాల గెలుపు.

ఆయన పాలనలో రైతులకు భూమి హక్కులు లభించాయి. జమీందారీ వ్యవస్థను తొలగించడం, టెనెన్సీ చట్టం ద్వారా కౌలు రైతులకు హక్కులు కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయం. ఈ నిర్ణయాల వల్ల వేలాది మంది రైతులు స్వయం ఆధారులుగా మారారు. భూమి ఎవరికోసం ఉండాలో

ఆయన చూపించిన దార్శనికత ఇప్పటికీ ప్రేరణ. అదే సమయంలో విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చి, తెలుగుభాషకు గౌరవం కల్పించారు. ఆయన పాలనలో సామాజిక న్యాయం బలపడింది. వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చి, సమానత్వం కోసం కృషి చేశారు. వినోబా భావే ప్రారంభించిన భూదానం ఉద్యమానికి కూడా ఆయన మద్దతు ఇచ్చి రైతుల సంక్షేమానికి తోడ్పడ్డారు. పాలనలో క్రమశిక్షణ, ప్రజలతో దగ్గరగా ఉండే తత్వం ఆయన ప్రత్యేకత.

1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో హైదరాబాద్ రాష్ట్రం ముగిసినా, ఆయన సేవలు ఆగలేదు. తరువాత కేరళ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో గవర్నరుగా పనిచేశారు. ఆ స్థానాల్లో కూడా ఆయన మితభాషి, నిష్పాక్షిక, ప్రజాసేవాముఖి గుణాలు ప్రతిబింబించాయి. తరువాత రాజ్యసభ సభ్యుడిగానూ కృషి చేశారు. రాజకీయ జీవితంతో పాటు సాహిత్యంలోనూ ఆయన కవిత్వం, అనువాదాల ద్వారా తన ముద్ర వేశారు. తెలుగు భాషపై ఆయనకున్న ప్రేమ రచనల్లో కనపడుతుంది. ఆయన మరణించినప్పటికీ, ప్రజాసేవకు అంకితమైన ఆత్మ ఇప్పటికీ ప్రేరణనిస్తోంది.

ప్రస్తుత కాలంలోనూ ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ జన్మశతాబ్ది సందర్భంగా పోస్టల్ స్టాంపులు విడుదల చేయడం, విగ్రహాల వద్ద నివాళులు అర్పించడం జరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఆయన ప్రజానాయకత్వానికి నిలువెత్తు సాక్ష్యాలు. తెలంగాణ ప్రజలు, తెలుగు జాతి ఆయనను శాశ్వతంగా గౌరవిస్తూనే ఉంటాయి.

ఆయన జీవితం మనకు ఒక బోధన. నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటి, నాయకుడు అంటే ఎలా ఉండాలి అన్నది ఆయన చూపించారు. రైతు, కార్మిక, సాధారణ మనిషి కోసం కష్టపడిన ఆయన కీర్తి తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది.

తెలంగాణ మట్టిలో పుట్టి, తెలంగాణ ప్రజల కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా బూర్గుల రామకృష్ణ రావు గారు చరిత్రలో నిలిచిపోయారు. ఆయన పేరు చెప్పగానే ప్రజాస్వామ్యానికి అంకితమైన ఒక తపస్వి మనకు గుర్తొస్తాడు. జీవితాంతం ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి, సాధారణ ప్రజలకు హక్కులు అందించటానికి కష్టపడ్డారు.

ఆయన చిన్నతనంలోనే విద్యకు ప్రాధాన్యం ఇచ్చారు. చదువుతోపాటు సమాజంపై బాధ్యత భావన పెంచుకున్నారు. న్యాయ విద్యను పూర్తి చేసిన తరువాత తనకు అందిన అవకాశాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగించారు. నిజాం పాలనలో పీడితులైన ప్రజల కోసం ఆయన గొంతెత్తారు. ఆ రోజుల్లో అణచివేతలు, కష్టాలు ఉన్నప్పటికీ ఆయన వెనకడుగు వేయలేదు.

స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర ప్రత్యేకంగా నిలిచింది. 'చోదో భారత్' ఉద్యమంలో ఆయన పాల్గొనడం కేవలం దేశభక్తిని మాత్రమే కాదు, తన ప్రాణాలను సైతం పణంగా పెట్టే ధైర్యాన్ని చూపించింది. జైలు జీవితం అనుభవించినా, ఆయన సంకల్పం మరింత బలపడింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఆయన పోరాటం ఆగలేదు. తెలంగాణ రైతు, కార్మికుడి హక్కు కోసం మరింత గట్టిగా కృషి చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత బూర్గుల గారు చేసిన భూసంస్కరణలు రైతు జీవితాన్ని మార్చేశాయి. టెనెన్సీ చట్టం రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడింది. కౌలు రైతులు తమ భూమిని స్వంతంగా పొందడం చరిత్రలో ఒక విప్లవాత్మక సంఘటన. ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం చట్టాల రూపంలో కాకుండా సామాజిక సమానత్వానికి దారి చూపే ఆలోచనలుగా మారాయి.


అతని పాలనలో విద్యా రంగం అభివృద్ధి చెందింది. తెలుగు భాషకు గౌరవం కలిగేలా పాఠశాలల్లో ప్రోత్సహించారు. తెలుగు సాహిత్యాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించటం ఆయనకు ప్రత్యేకత. ఆయన రచనలు కూడా ప్రజల హృదయాలను తాకేలా ఉండేవి. కవి, అనువాదకుడిగా ఆయన ప్రతిభ ఆయన ప్రజాసేవా వ్యక్తిత్వానికి ఒక కొత్త కోణాన్ని జోడించింది. గవర్నరుగా ఉన్న సమయంలోనూ ఆయన అదే పద్ధతిలో కర్తవ్యనిష్ఠతో పనిచేశారు. ఎక్కడ ఉన్నా, ఏ పదవిలో ఉన్నా ప్రజల పట్ల ఆయనలో ఉన్న మమకారం మారలేదు. అందుకే ఆయనను ప్రజలు నిజమైన ప్రజానాయకుడిగా స్మరించుకుంటున్నారు.

ఈ రోజుల్లో కూడా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ జన్మదినోత్సవం సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి, సభలు నిర్వహిస్తున్నారు.

ఆయన పేరు మీద విద్యాసంస్థలు, గౌరవ కార్యక్రమాలు జరగడం ఆయనకు లభించిన గౌరవానికి నిదర్శనం.

బూర్గుల రామకృష్ణ రావు జీవితం మనకు ఒక స్పష్టమైన పాఠం చెబుతోంది. అధికారంలో ఉండటం అంటే ప్రజల కోసం ఉండటం. నాయకత్వం అంటే సమానత్వానికి, న్యాయానికి మార్గదర్శకత్వం చూపటం. ఆయన చూపిన దారిలో నడవడం మన కర్తవ్యమని గుర్తు చేయడం అవసరం.

## బూర్గుల రామకృష్ణ జీవన ప్రయాణం – మరో దృక్కోణం




హైదరాబాద్ రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేకమైన మలుపు బూర్గుల రామకృష్ణగారి నాయకత్వంలో కనిపించింది. ఆయన జీవితాన్ని అర్థం చేసుకోవాలంటే కేవలం రాజకీయ పరంగా మాత్రమే కాకుండా, సామాజికంగా, సాంస్కృతికంగా, మానవతా దృక్కోణంలో కూడా చూడాలి. ఒక స్వతంత్ర భావజాలాన్ని కలిగి, ప్రజాస్వామ్యాన్ని నమ్మిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. చిన్ననాటి నుంచే ఆయనలో ఒక స్పష్టమైన లక్ష్యం కనిపించింది – సమాజంలో వెనుకబడినవారికి న్యాయం చేయడం.

బూర్గుల రామకృష్ణ గారు రాజకీయ జీవితంలోకి అడుగుపెట్టక ముందే సామాన్యుల జీవన విధానాన్ని దగ్గరగా పరిశీలించారు. రైతుల కష్టాలు, కూలీల సమస్యలు, విద్య కోసం పోరాడుతున్న యువత లోపాలు ఆయన మనసును కదిలించాయి. అలాంటి వాస్తవిక అనుభవాలే ఆయనలో రాజకీయ చైతన్యానికి ఆవిర్భావం అయ్యాయి. Hyderabad రాష్ట్రంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులు, ముఖ్యంగా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమాలు, ఆయనకు కొత్త అవకాశాలను తెచ్చాయి.

ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన తర్వాత ఆయన చేపట్టిన తొలి నిర్ణయాలు ప్రజల మదిలో నిలిచిపోయాయి. భూసంస్కరణల వైపు తీసుకున్న అడుగులు,

విద్యావ్యవస్థలో మార్పులు, ఉద్యోగాల్లో సమానత్వానికి సంబంధించిన విధానాలు ప్రజల మద్దతు పొందాయి. ముఖ్యంగా, ఆయన వర్గాల మధ్య సమానత్వం కోసం తీసుకున్న ప్రయత్నాలు Hyderabad రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని ఒక కొత్త దిశగా నడిపించాయి.

రాజకీయ రంగంలో ఉన్న కఠిన పోటీ మధ్య కూడా ఆయన వ్యక్తిత్వం సరళత, నిజాయితీ, నిబద్ధతలతో కూడి ఉండేది. వ్యక్తిగత జీవన విధానం సాదాసీదాగా ఉండి, ఆయనకు అధికారం ఒక బాధ్యతగానే అనిపించేది. Hyderabad రాష్ట్ర నిర్మాణం, అభివృద్ధి అన్న లక్ష్యంతోనే ఆయన నిర్ణయాలు తీసుకున్నారు. అభివృద్ధి రంగంలో ఆయన చేసిన కృషిలో విద్యా విస్తరణ ఒక ప్రధాన అంశం. పల్లెల్లో పాఠశాలల ఏర్పాటుకు తీసుకున్న చర్యలు, పేద విద్యార్థులకు సహాయం చేయడం, ఉన్నత విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలన్న పట్టుదల, ఆయనను ప్రజల మనసుల్లో నిలిపాయి. అదే సమయంలో, రైతుల భూముల రక్షణ, వ్యవసాయానికి అవసరమైన నీటి వనరుల అభివృద్ధి వంటి విషయాలను కూడా ఆయన సీరియస్‌గా తీసుకున్నారు. బూర్గుల రామకృష్ణ గారి మరో విశిష్టత ఆయన రాజకీయం కేవలం అధికార పోరాటం కాదు, ఒక మానవతా ధర్మం అనే దానిపై నమ్మకం. ప్రతి నిర్ణయం వెనుక ప్రజల కష్టం, వారి ఆశలు, వారి కలలు కనిపించేవి. అందుకే ఆయన నాయకత్వం చరిత్రలో ఒక నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిపోయింది. అతని వ్యక్తిగత జీవితం కూడా చాలా గొప్పగా చెప్పుకోవచ్చు. క్రమశిక్షణ, సరళ జీవనం, మాట ఇచ్చిన పని తప్పక చేయడం వంటి గుణాలు ఆయనను ప్రత్యేకంగా నిలిపాయి. Hyderabad రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ, ఆయనలో అహంకారం అనే గుణం ఎప్పుడూ చోటు చేసుకోలేదు.

ఆయన కృషి వల్ల Hyderabad రాష్ట్ర రాజకీయాలకే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒక దృఢమైన పునాది పడింది. Hyderabad రాష్ట్రం స్వతంత్రంగా ఎదిగిన ఆరంభ దశలో ఒక దార్శనికుడిగా నిలిచి, తరువాతి తరాలకు దిశానిర్దేశం చేసిన వ్యక్తి బూర్గుల రామకృష్ణ.

బూర్గుల రామకృష్ణ గారి రాజకీయ వారసత్వం

బూర్గుల రామకృష్ణ గారి జీవితం కేవలం ఒక రాజకీయ నాయకుని గాథ మాత్రమే కాదు, ఒక సమాజ సంస్కర్తగా, ప్రజల ఆత్మీయ ప్రతినిధిగా సాగిన

మార్గదర్శక కథనం. ఆయన తన రాజకీయ ప్రస్థానం మొత్తం ప్రజాస్వామ్య విలువలతో, నిజాయితీతో, అభ్యున్నత దృక్పథంతో సాగించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకున్న నిర్ణయాలు, ఆచరణలో చూపిన సరళత, ప్రజలతో కలిసిపోయే తత్వం ఆయనకు ప్రత్యేక గుర్తింపుని తెచ్చాయి.

హైదరాబాద్ రాష్ట్రం విలీనం తర్వాత ఏర్పడిన ఆందోళనలను శాంతపరిచే ప్రయత్నంలో ఆయన తీసుకున్న సమతుల్యత ప్రాముఖ్యమైనది. ఒకవైపు పాత నైజాం పాలనలో దోపిడీకి గురైన ప్రజల సమస్యలు, మరోవైపు కొత్త రాజకీయ వ్యవస్థలో సమన్వయం – ఈ రెండు విభిన్న సమస్యలను ఒకే సారంగా పరిష్కరించేందుకు ఆయన చూపిన చాతుర్యం అరుదైనది.

## అభివృద్ధి దృక్పథం



ఆయన పాలనలో విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేసే కృషి జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు విస్తరించేందుకు ప్రోత్సాహం ఇచ్చారు. పేద పిల్లలు కూడా విద్యావకాశాలు పొందేలా స్కాలర్‌షిప్‌లు, ఉచిత వసతి గృహాలు ఏర్పాటు చేశారు. అలా ఆయన విద్యనే సమాజ సమానత్వానికి బలమైన ఆయుధంగా గుర్తించారు.

వ్యవసాయ రంగంలో రైతు సంక్షేమం కోసం ఆయన అనేక ప్రణాళికలు రూపొందించారు. సాగునీటి సదుపాయాల విస్తరణ, కొత్త పంటల సాగుకు ప్రోత్సాహం, మార్కెట్ సదుపాయాలు కల్పించడం ద్వారా రైతు ఆదాయం పెంచే ప్రయత్నం చేశారు.

## ప్రజలతో సన్నిహిత సంబంధం

బూర్గుల రామకృష్ణ గారి వ్యక్తిత్వంలో ఒక ప్రత్యేకత – ప్రజలతో ఎప్పుడూ దగ్గరగా ఉండటం. ఆయనకు అధికారం అన్నది ఒక సౌకర్యం కాదు, ఒక బాధ్యత. అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆయన సాధారణ ప్రజలతో కలసి మాట్లాడటం, వారి సమస్యలను ప్రత్యక్షంగా వినడం ఆయనకు సహజమైన అలవాటు. ఈ కారణంగానే ఆయనకు "ప్రజా ముఖ్యమంత్రి" అనే బిరుదు కూడా వచ్చింది.

## రాజకీయ వారసత్వం

ఆయన రాజకీయ ప్రస్థానం తరువాతి తరాలకు ఒక పాఠశాల వంటిది. అధికారంలో ఉన్నప్పుడు విలువలు కాపాడుకోవటం, ప్రజల ప్రయోజనాలను ముందుకు ఉంచటం, పదవిని స్వార్థానికి కాకుండా సేవకు వినియోగించుకోవటం – ఇవన్నీ ఆయన జీవితం ద్వారా తెలియజేసిన పాఠాలు.

నేటి రాజకీయ పరిస్థితుల్లో కూడా బూర్గుల రామకృష్ణ గారి ఆలోచనలు, విధానాలు ఒక దిశానిర్దేశం లాంటివి. ఆయన చూపిన మార్గం ఆధునిక తెలంగాణా రాజకీయాల్లో కూడా ప్రేరణగా నిలుస్తోంది.

తెలంగాణా సామాజిక జాగరణలో బూర్గుల రామకృష్ణ తెలంగాణా చరిత్రలో ఒక ప్రత్యేకమైన మలుపు తెచ్చిన నాయకుడిగా బూర్గుల రామకృష్ణగారు గుర్తించబడతారు. ఆయన కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఒక సామాజిక సంస్కర్త కూడా. ఆ సమయంలో హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్న అన్యాయాలు, జమీందారీ విధానాలు, నైజాం పాలనలో పేదలపై ఉన్న భారాలు ఆయన మనసును కలిచివేసాయి. వీటిని నివారించేందుకు ఆయన చేసిన కృషి వేరు.

రాజకీయంలో ఆయన చొరవతో పాటు సమాజాన్ని చైతన్యవంతం చేయడం కూడా ప్రధాన లక్ష్యమైంది. కులమత భేదాలు, అన్యాయాలు, సామాజిక అసమానతలపై ఆయన స్పష్టమైన ఆలోచనతో ముందుకు వచ్చారు. "ప్రతి ఒక్కరికీ హక్కులు సమానంగా రావాలి" అన్న సూత్రాన్ని నమ్మిన ఆయన ప్రజల మధ్యలో తిరుగుతూ బహుళ జాగరణా కార్యక్రమాలు నిర్వహించారు.

తెలంగాణా రైతాంగ సమస్యలు ఆయనను బాగా ప్రభావితం చేశాయి. భూమిలేని రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో భూసంస్కరణలపై ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారు. స్వాతంత్ర్యం తర్వాత కూడా తెలంగాణాలో అన్యాయాలు తొలగిపోకపోవడాన్ని ఆయన గమనించి, విప్లవాత్మక విధానాలను ఆవశ్యకమని భావించారు.

విద్యపై ఆయనకు ఉన్న అవగాహన విశేషం. పల్లెలలో అక్షరాస్యత పెంచడానికి పాఠశాలలు అవసరమని, పేదరికం నుంచి బయటపడటానికి విద్యే సాధనం అని ఆయన పదే పదే చెప్పారు. సామాజిక సమానత్వం మరియు ఆర్థిక న్యాయం కలగలిపిన సమగ్ర దృక్పథంతో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు.

ఆయన శాసనసభలో చేసిన ప్రసంగాలు, ప్రజల మధ్య ఇచ్చిన సందేశాలు, తెలంగాణా చరిత్రలో నేటికీ ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. నిజమైన ప్రజాస్వామ్య విలువలను స్థాపించడానికి ఆయన చేసిన కృషి, తెలంగాణా సమాజంలో శాశ్వతంగా నిలిచిపోతుంది.

ప్రజాస్వామ్య పథంలో బూర్గుల రామకృష్ణ భారత స్వాతంత్ర్య సమరయోధులలో అనేక మంది తమ రాష్ట్రాల కోసం ప్రత్యేకమైన పోరాటాలు సాగించారు. అలాంటి వారిలో బూర్గుల రామకృష్ణగారు హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా నిలిచి ఒక కొత్త దిశా నిర్దేశం చేశారు. ఆయన ప్రస్థానం ప్రజాస్వామ్య పథంలో తెలంగాణా భవిష్యత్తుకు దారిదీపమైంది. నైజాం పాలన తర్వాత రాష్ట్రం ఒక గందరగోళ స్థితిలో ఉండేది. అప్పుడు బూర్గుల రామకృష్ణగారి వంటి స్థిరమైన నాయకుడు అవసరమైంది. ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన ఎలా సాగాలన్నదానికి ఆయన ప్రారంభ దశలోనే దారులు చూపారు. ఇది కేవలం అధికారంలోకి రావడం మాత్రమే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచడమే ఆయన అసలైన లక్ష్యం. సమాన హక్కులు, ఆర్థిక సంస్కరణలు, భూసంస్కరణలు, పేదలకు రక్షణ – ఇవన్నీ ఆయన ఆలోచనల కేంద్రబిందువులు. శాసనసభలో ఆయన ప్రవేశపెట్టిన చట్టాలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉండేవి. అధికారాన్ని కేవలం ఒక వర్గం కోసం కాకుండా, పేదలు, కూలీలు, రైతులు అందరికీ సమానంగా ఉపయోగపడేలా ఆయన పరిపాలన సాగింది.

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు గెలుచుకోవడమే కాకుండా, ప్రతీ పౌరుడి హక్కులను రక్షించడం కూడా. ఈ భావనను తెలంగాణాలో ఆయన ముందుకు తెచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంత ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్నారో, అధికారానికి బయట ఉన్నప్పుడు కూడా అంతే సమానత్వపూర్వకంగా ప్రజలతో ఉండేవారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన ఒక ప్రాముఖ్యమైన అధ్యాయం. తెలంగాణా భవిష్యత్తులో ప్రజాస్వామ్య భావజాలం బలపడడానికి ఆయన వేసిన బాట ఇప్పటికీ ప్రేరణగా నిలుస్తోంది.

బూర్గుల రామకృష్ణ రావు – ప్రజాస్వామ్యానికి అంకితమైన ఒక తపస్వి తెలంగాణ మట్టి ప్రసాదించిన మహానుభావులలో బూర్గుల రామకృష్ణ రావు గారి స్థానం చిరస్మరణీయం. ఆయన జీవితం ఒక వ్యక్తిగత విజయగాథ కాదు, ఒక సమాజానికి దిశా నిర్దేశం చేసిన ప్రస్థానం. సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి ప్రారంభమై, న్యాయవిద్యలో పటిష్ఠమైన పునాది వేసుకుని, స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకుని, తరువాత రాష్ట్రపు తొలి ఎన్నికైన ముఖ్యమంత్రిగా అవతరించడం ఆయన మహత్తర సాధన.

ఆయన చూపిన మార్గం ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం పునాదులపై నిలిచి ఉంది. నిజాం పాలనలో అణచివేతలు ఎదుర్కొంటున్న ప్రజలకు బూర్గుల గారు ఒక ఆశాకిరణంలా నిలిచారు. కాంగ్రెస్ ఉద్యమాలలో పాల్గొని, జైలు జీవితం అనుభవించి, తన ధైర్యాన్ని నిరూపించారు. అదే ధైర్యం తరువాత పాలనలోనూ ప్రతిఫలించింది.

ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన భూసంస్కరణలు తెలంగాణ రైతు జీవితంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. కౌలు రైతులకు హక్కులు కల్పించడం, జమీందారీ నిర్మూలన వంటి నిర్ణయాలు ఆయన దూరదృష్టిని చూపించాయి. పేదరిక నిర్మూలనకు విద్యే మార్గమని నమ్మిన ఆయన విద్యా విస్తరణకు కృషి చేశారు. తెలుగుభాషకు గౌరవం, వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వడం, సమానత్వం కోసం తీసుకున్న చర్యలు ఆయన దృఢమైన ప్రజాస్వామ్య విశ్వాసాన్ని తెలియజేశాయి.

ఆయన వ్యక్తిత్వంలో ఉన్న సరళత, నిజాయితీ, ప్రజలతో మమేకమవ్వడం ఆయనను “ప్రజా ముఖ్యమంత్రి”గా నిలబెట్టాయి. అధికారం అంటే ఒక అవకాశమని కాదు, బాధ్యత అని ఆయన జీవితం చెబుతోంది. తరువాత గవర్నరుగా, రాజ్యసభ సభ్యునిగా ఉన్నా, ఆయనలోని నిష్పాక్షికత, కర్తవ్యనిష్ఠ

ఎక్కడా తగ్గలేదు.

రాజకీయాలతో పాటు సాహిత్యంలోనూ ఆయన ముద్ర వేశారు. తెలుగు కవిత్వం, అనువాదాలతో ఆయన మనసులోని సాంస్కృతిక ప్రబోధం వెలిబుచ్చింది. ప్రజాస్వామ్యం ఒక వ్యవస్థ మాత్రమే కాదు, ఒక ఆచరణాత్మక జీవన విధానం అని ఆయన తన మాటలతో, రచనలతో, కృషితో చాటిచెప్పారు. ఈ రోజుల్లోనూ ఆయనను స్మరించుకోవడం అంటే కేవలం గతాన్ని గుర్తుచేసుకోవడం కాదు. నేటి రాజకీయ పరిస్థితుల్లోనూ ఆయన విలువలు మరింత అవసరం. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పునాదులు – ఇవే ఆయన వారసత్వం. తెలంగాణ మట్టిలో పుట్టిన ఈ ప్రజానాయకుడు చూపిన దారిలో నడవడం మనకు స్ఫూర్తి, మన సమాజానికి మార్గదర్శకం. బూర్గుల రామకృష్ణ రావు గారి పేరు, కీర్తి, వారసత్వం శాశ్వతంగా తెలంగాణ చరిత్రలో వెలుగొందుతుంది.

'యు ఎన్ ఐ సి సి డి ఆర్ పురస్కార గ్రహీత '

డా. చిటికెన కిరణ్ కుమార్  ప్రముఖ సాహితీ వేత్త, విమర్శకులు
ఇంటర్నేషనల్  బెనెఓలెంట్ రీసర్చ్ ఫోరం సభ్యులు
సెల్ : 9490841284




EDITORIAL BOARD

Editor-in-Chief:
Dr. (Mrs.) Radha Kusuma

Co-Editors
Dr. Mantri Pragada Markandeyulu, Litt.D.,
Dr. B. Rama Devi, MA, B Ed.,
Dr. Bhavani Krishnamurthy
Shri A Rammurthy Raju

Management
Dr. Tarapatla Satyaarayanna, Ph.D
Ms. Mamatha Ummadi Singh, MA (Hindi)
Dr Jeldhi Vidhyadhar IRS
Shri Badesab Pinjari
Shri K. Murali Mohan Raju

Legal Advisor
Shri Manuvada Bhanoji Rao High Court Advocate, Hyderabad & Amaravathi.



వాణిజ్య ప్రకటనలు తీసుకోబడును


# కుసుమ జయభేరి

తెలుగు సాహిత్య సేవా సాంస్కృతిక e-మాసపత్రిక



# KUSUMA JAYABHERI E-MAGAZINE

Monthly Telugu Language.


Ph: +91 99892 41319 | Email: kusumajayabheri@gmail.com
www.kusumajayabheri.org